## ధరని పోతే రైతులకు గోస



నర్సంపేట రూరల్: కాంగ్రెస్ నేతలు ధరణీని తీసేస్తామంటున్నరు. ధరణి పోర్టల్ వచ్చినప్పటి నుంచి తహసీల్దార్ కార్యాలయంలోనే రిజిస్ట్రేషన్లు చేస్తున్నారు. ధరణి రాక ముందు తహసీల్దార్లు, వీఆర్వోలు, ఆర్ఐలు ముప్పుతిప్పలు పెట్టి రోజుల తరబడి కార్యాలయాల చుట్టూ తిప్పుకునేవారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ధరణి వచ్చిన తర్వాత గిబాధలు తప్పినయి. గతంలో ఏండ్ల కొద్ది భూమి రికార్డులు సరిగ్గా లేక ఆఫీసుల చుట్టూ తిరిగి తిరిగి ఆగమైనం. ఎవ్వరూ పట్టించుకోలే. నాడు అధికారులు చెప్పిందే వేదం. ధరణి పోర్టల్ ఎత్తివేస్తామని కాంగ్రెస్ నాయకులు చెప్పడం సరికాదు. భూముల సమస్యలను పరిష్కరించిన

***- భూక్యా స్వామి, పర్శానాయక్ తండా, రైతు, నర్సంపేట మండలం***

## కాంగ్రెస్ పాలనలో కరెంటు కోతలే..



నర్సంపేట రూరల్: కాంగ్రెస్ పాలనలో కరెంటు కోతలు ఎక్కువగా ఉండేవి. కానీ ప్రస్తుత బీఆర్ఎస్ ప్రభుత్వంలో సీఎం కేసీఆర్ వ్యవసాయానికి 24గంటలు ఎప్పటికీ కరెంటు ఇస్తున్నారు. రేవంత్‌రెడ్డి మూడు గంటల కరెంటు సరిపోతుందని చెప్పిండు. వ్యవసాయం మీద ఆయనకు ఏమాత్రం అవగాహన లేదనుకుంటా. ఏసీలో తిరిగే ఆయనకు రైతుల కష్టం గురించి ఏం తెలుసు? కాంగ్రెస్ వాళ్లు ఓట్ల కోసమే ఇలా రైతులతో రాజకీయం చేస్తున్నారు. గత ప్రభుత్వాల కాలంలో కరెంటు కోతలతో తీవ్ర ఇబ్బందులు పడ్డాం. మళ్లీ కరెంటు కష్టాలు షురువైతే రైతులు ఇబ్బందులు పడి ఆగమయ్యే ప్రమాదం ఉంది.

***- చెక్క నర్సయ్య, రైతు, మహేశ్వరం, నర్సంపేట మండలం***



## 'బిట్స్'లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

నర్సంపేట రూరల్, నవంబర్ 25: మండలంలోని లక్నెపల్లి శివారు బాలాజీ విద్యాసంస్థ (బిట్స్)లో శనివారం పట్టభద్రుల దినోత్సవ (గ్రాడ్యుయేషన్ డే)ం ఘనంగా జరిగింది. ముఖ్యఅతిథిగా వరంగల్ నిట్ ప్రొఫెసర్ డాక్టర్ సోమశేఖర్ హాజరై ప్రసంగించారు. బిట్స్ చైర్మన్ డాక్టర్ అండ్ర రాజేంద్రప్రసాద్‌రెడ్డి మాట్లాడారు. వివిధ విభాగాల్లో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులకు మెడల్స్‌తో సత్కరించారు. విద్యార్థులకు ముఖ్యఅతిథి చేతులమీదుగా పట్టాలు అందించారు. వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్ వీఎస్ హరిహరన్, శ్యాంసుందర్, సంపత్, భానురేఖ, డీన్ ఫణీంద్ర, కళాశాల కార్యదర్శి రాజేశ్వర్‌రెడ్డి, ఏవో సతేంద్ర సురేశ్, కోఆర్డినేటర్ చైతన్య, అకాడమిక్ కో ఆర్డినేటర్ డాక్టర్ వి.నారాయణ పాల్గొన్నారు.




విద్యార్థినికి పట్టా అందజేస్తున్న వరంగల్ నిట్ ప్రొఫెసర్ సోమశేఖర్

## 'పెద్ది'ని సన్మానించిన ఎన్ఆర్ఐ

నర్సంపేట రూరల్, నవంబర్ 25: ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిని శనివారం మండలంలోని దాసరిపల్లికి చెందిన ఎన్ఆర్ఐ దాసరి రజినీకర్‌రెడ్డి సన్మానించారు. గ్రామంలో 100శాతం సీసీ రోడ్లు, బీటీ రోడ్ల నిర్మాణంతోపాటు నూతన గ్రామపంచాయతీ భవనానికి ప్రత్యేక నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిని ఎన్ఆర్ఐ రజినీకర్‌రెడ్డితోపాటు పలువురు బీఆర్ఎస్ గ్రామ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యేకు బొకేను అందించి శాలువాలతో ఘనంగా సన్మానించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వల్లాల కర్ణాకర్‌గౌడ్, ముఖ్యనాయకులు దాసరి రాజిరెడ్డి, దాసరి బుచ్చిరెడ్డి, సంకటి గణపతిరెడ్డి, వెంకటేశ్వర్లు, రాజు, అనిల్ ఉన్నారు.



ఎమ్మెల్యే పెద్దిని సన్మానిస్తున్న ఎన్ఆర్ఐ దాసరి రజినీకర్‌రెడ్డి

## బీఆర్ఎస్‌కే దివ్యాంగుల సంపూర్ణ మద్దతు

ఖానాపురం, నవంబర్ 25: దివ్యాంగులం బీఆర్ఎస్ పార్టీకే సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు నూకల కృష్ణమూర్తి అన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి పెద్ది గెలుపు కోరుతూ శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులకు సీఎం కేసీఆర్ రెండుసార్లు పింఛన్ పెంచి రూ.4,016 ఇస్తున్నారని, మూడోసారి అధికారంలోకి వస్తే విడుతల వారీగా రూ.6,016 ఇస్తారని తెలిపారు. దొనికెల రాములు,ప్రభాకర్,శంకర్,రవి,యాదగిరి పాల్గొన్నారు.



ఖానాపురంలో బీఆర్ఎస్‌కే జై కొడుతున్న దివ్యాంగులు

## బీఆర్ఎస్ కార్యకర్తకు పరామర్శ

నర్సంపేట రూరల్, నవంబర్ 25: ఇటీవల రోడ్డు ప్రమాదంలో కాలు విరిగిన మండలంలోని ఇటుకాలపల్లిలో బీఆర్ఎస్ కార్యకర్త ఇండ్ల యాదగిరిని శనివారం పార్టీ మండల నాయకులు పరామర్శించారు. పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఈర్ల నర్సింహరాములు, క్లస్టర్ ఇన్‌చార్జి కడారి కుమారస్వామి, సర్పంచ్ మండల రవీందర్, ఎంపీటీసీ భూక్య వీరన్న, ఉప సర్పంచ్ చంద్రమౌళి పరామర్శించారు.



ప్రచారంలో బీఆర్ఎస్ ప్రభ బండి



రోడ్‌షోలో అభివాదం చేస్తున్న మంత్రి హరీశ్‌రావు, అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి, జడ్పీ ఫ్లోర్‌లీడర్ స్వప్న

# నెక్కొండ.. గులాబీమయం

- చీమలదండులా కదిలొచ్చిన జనం
- బీఆర్ఎస్ అభ్యర్థి పెద్ది, మంత్రి హరీశ్‌రావుకు జన నీరాజనం
- హెలిప్యాడ్ నుంచి వేలాది జనంతో సాగిన రోడ్‌షో
- నెక్కొండ, చెన్నారావుపేట మండలాల నుంచి వచ్చిన ప్రజలు

నెక్కొండ, నవంబర్ 25: ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డికి శనివారం జనం నీరాజనం పలికారు. అధికార బీఆర్ఎస్ పార్టీ మండల కేంద్రంలో వేలాది మందితో రోడ్ షో నిర్వహించి మరోసారి ఆధిక్యతను చాటింది. పార్టీ అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డితోకలిసి మంత్రి హరీశ్‌రావు ప్రచారంలో పాల్గొన్నారు. నెక్కొండ, చెన్నారావుపేట మండలాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు చీమలదండులా తరలివచ్చారు. ఎన్నికల ప్రచారంలో ఆంక్షల నేపథ్యంలో హంగూ ఆర్భాటాలపై స్థానిక నాయకులు దృష్టిసారించకపోయినా కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు ఎప్పటిలాగే తరలి రావడంతో నెక్కొండ గులాబీ సంద్రమైంది. ఎటూ చూసినా నాయకులు, కార్యకర్తల సందడే కనిపించింది. వీధులన్నీ గులాబీమయమయ్యాయి. వాహనాల్లో పెద్ద సంఖ్యలో వస్తున్న ప్రజలను కట్టడికి పోలీసులు పట్టణ శివారులోనే నిలిపివేయాల్సి వచ్చింది. అక్కడి నుంచి ప్రజలు, కార్యకర్తలు నడుచుకుంటూ రోడ్‌షో జరిగే ప్రాంతానికి చేరుకున్నారు. వేలాది మంది తరలిరాగా గులాబీ శ్రేణుల్లో జోష్ పెరిగింది. నెక్కొండ-వరంగల్ ప్రధాన రహదారిలోని ఓ వెంచర్‌లో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌లో హెలికాప్టర్ ద్వారా దిగిన హరీశ్‌రావు ఆర్‌వోబీ మీదుగా నర్సంపేట క్రాస్‌రోడ్డుకు చేరారు. ఎమ్మెల్యే పెద్ది దంపతులతోపాటు మండల నాయకులు మంత్రికి ఘనస్వాగతం పలికారు. అక్కడినుంచి అంబేద్కర్ సర్కిల్ వరకు ప్రచార రథంలో వచ్చిన మంత్రి ప్రసంగించారు. మంత్రి ప్రసంగానికి స్థానికులనుంచి అనూహ్య మద్దతు లభించింది. కాంగ్రెస్ తీరుపై విమర్శలు గుప్పించగా ప్రజలు చప్పట్లతో మద్దతు పలికారు. కాంగ్రెస్ నాయకుల దుష్ప్రచారాన్ని సమర్థంగా తిప్పికొట్టాలని ఓటర్లను కోరారు. మండల నాయకులు నెక్కొండ రోడ్‌షోను విజయవంతం చేసేందుకు క్లస్టర్‌ల వారీగా సమీకరణకోసం చేసిన ప్రయత్నాలు సఫలీకృతమయ్యాయి.



ఉత్సాహంతో గీతకార్మికుడు

# ప్రచార హోరు.. బీఆర్ఎస్ జోరు

బీఆర్ఎస్ పార్టీ ప్రచారం జోరుగా నడుస్తోంది. పార్టీ శ్రేణులు ఇంటింటా ప్రచారం విస్తృతంగా చేస్తున్నారు. కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డిని మరోసారి గెలిపించాలని కోరుతున్నారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలను నమ్మితే గోస పడతారని ప్రజలకు తెలియజేస్తున్నారు.

– నమస్తే, నెట్‌వర్క్



నర్సంపేట: కౌన్సిలర్ పద్మా ప్రసాద్ ప్రచారం



నర్సంపేట: 22వ వార్డులో వెంకటనారాయణగౌడ్ ప్రచారం



నర్సంపేట రూరల్ : ఆకులతండాలో..



చెన్నారావుపేట: ఓటు అభ్యర్థిస్తున్న కృష్ణచైతన్యరెడ్డి



నర్సంపేట రూరల్ : సర్వాపురం శివారులో తాటి చెట్టు ఎక్కి ఎమ్మెల్యే పెద్దికి మద్దతు తెలుపుతున్న గీతకార్మికులు